# పనిచేసే వారికే పట్టం కట్టండి

**రాష్ట్ర అధ్యక్ష అభ్యర్థి రాజ్ కుమార్ కు ఏకగ్రీవ తీర్మాన్ని అందజేస్తున్న జిల్లా కమిటీ**

**టి.ఆర్.పి.ఎస్ అధ్యక్ష అభ్యర్థి వల్లకటి రాజ్ కుమార్**



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): పద్మశాలీల అభ్యున్నతి కొరకు నిరంతరం పాటుపడే వ్యక్తినే అధ్యక్షునిగా గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికల అభ్యర్థి వల్లకాటి రాజ్ కుమార్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఎ.రామకృష్ణ, కోశాధికారి పెండెం రమేష్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ఓటును అభ్యర్థించడానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరపడం వలన నాయకులకు తగిన గుర్తింపు లభిస్తుందని, 50 ఏళ్ల దాటిన చేనేత కార్మికులకు పెన్షన్ అందించేలా ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. ఈ నెల 18వ తేదీన జరిగే ఎన్నికల్లో మొగ్గం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, సంగారెడ్డి, కొత్తగూడెం జిల్లాల అధ్యక్షులు చందా మల్లయ్య, వేముల బాలరాజు, మచ్చ సుధాకర్, పగిడిమర్రి హరి, కుడికాల సమ్మయ్య, కిషోర్, బుధారపు శ్రీనివాస్, కొండబత్తిని జగదీశ్వర్, రవి, తొర్రూరు మహిళా అధ్యక్షురాలు చిదిరాల ఉషారాణి, కుసుమ రాజేశ్వరి, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు దొంతు పురుషోత్తం పాత్రికేయుల సంఘం జిల్లా అధ్యక్షులు రవికుమార్, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శుల, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం మండలంలో తీజ్ పండుగ ఉత్సవాలు



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.. మండలంలోని గిరిజన తండాలలో ఆదివారం బంజారా మహిళలు అంగరంగ వైభవంగా ఆనందకరంగా ఉత్సాహంగా జరుపుకునే తీజ్ పండగ ఉత్సవాల్లో మహిళలు పాల్గొన్నారు. ఈ తీజ్ పండుగను



గిరిజన మహిళలు ఘనంగా జరుపుతారు. ఈ పండుగ బతుకమ్మను పోలి ఉంటుంది. తీజ్‌ను ఎనిమిది రోజుల పాటు పూజించి తొమ్మిదవ రోజు నిమజ్జనం చేస్తారు. ప్రతి ఏటా , శ్రావణం మాసంలో జరిగే తీజ్ సంబరాలు అంబరాన్ని అంటాయి. యువతులు తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో నవధాన్యాల మొలకలకు పూజలు చేయడం ఈ పండుగ ప్రత్యేకత. బయ్యారంలో తీజ్ ఉత్సవాలు జోరుగా సాగాయి. నేటి హైటెక్ యుగంలోనూ తండాల్లో గిరిజనులు తమ సంప్రదాయాలను ఇంకా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు యూత్ నాయకులు గిరిజన ఆడబిడ్డలు మరియు యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు..

# పలు వివాహ శుభకార్యాలకు హాజరై,

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చిలువేరు సమ్మయ్య గౌడ్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): ఆదివారం మానుకోట జిల్లా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పబ్బతి వినోద-శ్రీనివాస్ ల కూతురు, ప్రశాంత్ గౌడ్ చెల్లెలు పల్లవి- నవజ్యోత్ సన్నీ ల



వివాహానికి, అదేవిధంగా కేసముద్రం టౌన్ లోని గుంజపొడుగు ప్రభావతి-శ్రీనివాసుల కూతురు ఐశ్వర్య-మహేందర్ రెడ్డి దంపతుల వివాహ మహోత్సవ వేడుకలకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి వధూవరులు నిండు నూరేళ్ల చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మర్రి రంగారావు, హేమంత్ గౌడ, పాపారావు, దామరకొండ ప్రవీణ్, ఎర్రం శెట్టి అశోక్, నల్లగొండ కిరణ్, గాజుల రవి, కొండేటి కళాధర్, ఆశిష్ తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బత్తిని మొగిలయ్య గౌడ్ 78 వ వర్ధంతి

వరంగల్(గౌతమ్ న్యూస్): వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ లో ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు బత్తిని



మొగిలయ్య గౌడ్ 78 వ వర్ధంతి కార్యక్రమం మోకు దెబ్బ, మొగిలయ్య గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన బార్ అసోసియేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల జీవన్ గౌడ్ మొగిలయ్య గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జీవన్ గౌడ్ మాట్లాడుతూ 1946 స్వాతంత్ర్య పోరాటంలో ఆర్య సమాజ్, జాతీయ కాంగ్రెస్ పార్టీ లో మొగిలయ్య గౌడ్ చురుకుగా పనిచేశాడన్నారు. ఈ ప్రాంతంలో జెండా ఆవిష్కరణలు చేసే వాటిలో ఒకటి మడికొండ, రెండోది ఖిల్లా వరంగల్ అన్నారు. ఎంతో చరిత్ర ఉన్న ఖిలా వరంగల్ లో జన్మించిన మొగిలయ్య గౌడ్ చరిత్ర ను పాలకులు మరచిపోయారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన ఉద్యమ కెరటం మొగిలయ్య గౌడ్ పేరు ను ఖుష్ మహల్, ఒక రోడ్డు కు నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని జీవన్ గౌడ్ డిమాండ్ చేశారు. స్థానిక కార్పొరేటర్ బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ మాట్లాడుతూ ఉద్యమ కెరటం మొగిలయ్య గౌడ్ ఖిలా వరంగల్ లో ఏర్పాటు చేసేందుకు కార్పొరేషన్ లో అనుమతి కోసం తీర్మానం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లోమోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్,వరంగల్ గోపా జిల్లా కోశాధికారి అనంతుల రమేష్ గౌడ్, మొగిలయ్య గౌడ్ ఫౌండేషన్, వరంగల్ జిల్లా గోపా సభ్యులు మడిపెల్లి రమేష్ గౌడ్, ఉమ్మగాని గణేష్ గౌడ్, గోపా జిల్లా ప్రచార కార్యదర్శి పోశాల సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా అభయాన్ కార్యక్రమం



ఖానాపురం (గౌతమ్ న్యూస్): బిజెపి పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా అభయాన్ కార్యక్రమంలో భాగంగా ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఖానాపురం మండల కేంద్రం లోని హైస్కూల్ అవరణలో ఉన్న శ్రీ స్వామి వివేకనంద విగ్రహాన్ని శుద్ధిచేసి, పుష్ప గుచ్చలు ఉంచి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్య దర్శి జల్లి మధు, సీనియర్ నాయకులు తవుటి రమేష్, లింగ బత్తుల యాకసాయన్న, సమ మల్లారెడ్డి, అటిక కుమారస్వామి, సుధాకర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంగా వార్డ్ లు, వార్డులన్ని అస్తవ్యస్తం

- గత బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ , నిధులను దారి మలించి దళిత గిరిజన వార్డుల ప్రజలకు అన్యాయం చేశారు
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధికి
- 50 కోట్ల రూపాయల జీవో ఇచ్చి డబ్బులు ఇవ్వలేదు
- కొత్తగా గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం వార్డుల అభివృద్ధికి వెంటనే 100కోట్లు కేటాయించాలి
- 16వ వార్డు కౌన్సిలర్ బానోత్ పద్మ సీతారాం నాయక్




మానుకోట జిల్లా ప్రతినిధి (గౌతమ్ న్యూస్): ఆదివారం మహబూబాబాద్ మున్సిపాలిటీ16 వ వార్డులో గత మూడు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి వార్డులోని పలు కాలనీలు జలమయం అవడంతో 16వ వార్డు కౌన్సిలర్ బానోత్ పద్మ సీతారాం నాయక్ వార్డులోని సమస్యలు గుర్తించి సమస్యలను పరిష్కరం అయ్యే వరకు అక్కడే ఉండి సమస్యలు పరిష్కరం చేశారు. గిరిప్రసాద్ నగర్ లో సైడ్ డ్రైనేజీ లేక రోడ్డు పై వాటర్ నిల్వ ఉండడంతో సైడ్ కాలువ తీయించి సమస్యను పరిష్కరించారు, రోడ్లు పై నీళ్లు రావడంతో రోడ్డు ముక్కలుగా కొట్టుకు పోయింది దానిని మున్సిపాలిటీ అధికారులతో చెప్పి 40ఎం.ఎం కంకర చిప్స్ పోయించి సమస్యను పరిష్కరించారు, చిట్యాల గోపయ్య నగర్ లో మెట్టల్ రోడ్డు వర్షానికి గుంతలుగా ఏర్పడి ఉండడంతో డెస్ట్, చిప్స్ పోయించి సమస్యను పరిష్కరించి, ఆదివారం బోనాలు ఉండడంతో ప్రజలకు ఇబ్బందిగా ఉండకూడదని, ముత్యాలమ్మ గుడి పరిసరాలను మున్సిపాలిటీ సిబ్బందితో పరిశుభ్రంగా చేయించి డెస్ట్ దుబ్బా పోయించారు. అదేవిధంగా గిరిప్రసాద్ నగర్ సత్యం కిరాణం పక్కా గల్లి రోడ్డు వర్షానికి బురదమయంగా మారడంతో 40 ఎం.ఎం చిప్స్ పోయించి కాలనీ వాసుల ఇబ్బందులును పరిష్కరించిన వార్డు కౌన్సిలర్ బానోత్ పద్మ సీతారాం నాయక్. బానోత్ పద్మ సీతారాం నాయక్ మాట్లాడుతూ వార్డుల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం అయిన కేంద్ర ప్రభుత్వ నిధులను మున్సిపాలిటీ ఎస్సీ , ఎస్టీ , నిధులను దారి మలించకుండా దళిత గిరిజన వార్డులకు వెంటనే నిధులు కేటాయించాలి. గత బీఆర్ఎస్ పాలనలో వార్డులన్ని అస్తవ్యస్తంగా అభివృద్ధికి ఆమడ దూరంగా ఉన్నాయి. వర్ష కాలంలో సైడ్ డ్రైనేజీలు అంతర్గత రోడ్లు వర్షాలు వస్తే ప్రజలు నడవలేని స్థితిలో ఉంటున్నారు కావున సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీ లు , లేని చోట నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలని మున్సిపాలిటీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నాటి ముఖ్యమంత్రి 50 కోట్లు జీవో ఇచ్చి డబ్బులు ఇవ్వలేదని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో వర్షకాల నేపథ్యంలో కాలనీలు చెరువులను మరిపిస్తున్నాయి అని అన్నారు. కావున కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహబూబాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి వెంటనే 100 కోట్లు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం టౌన్ కమిటి సభ్యులు రావుల రాజు, అనిష్, వెంకన్న, ప్రకాష్, గుంలాల్, పూసలి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేరుకుపోయిన చెత్తతో అనారోగ్య పాలవుతున్న పట్టించుకోరా

**విష జ్వరాల నుండి ప్రజలను కాపాడే బాధ్యత అధికారులకు లేదా.**

**సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎస్ కె.ఫహీమ్ దాదా.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : రామవరం ఆరో వార్డు లో గత 20 రోజుల నుండి చెత్త తీసుకెళ్ళుటకు చెత్త బండి రాక ఇళ్లలోనే చెత్త బస్తాల్లో వేసి రేపు మాకు చెత్త బండి వస్తదని వేచి చూస్తూ బిస్కేత్తిపోయిన ఆరవ వార్డు మహిళలు చెత్త రోడ్డు మీద పారవేసే నిరసన తెలియజేయడం జరిగింది అనంతరం సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఫహీమ్ దాదా మాట్లాడుతూ వర్షాకాలం విష జ్వరాలు వ్యాపిస్తున్న సమయంలో పరిసరాల ప్రాంతాలు శుభ్రం చేయకపోవడంతో పాటు ఇళ్లలో పేరుకుపోయిన చెత్తను 20 రోజుల నుండి చెత్త బండి రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేరుకుపోయిన చెత్తతో దోమలు విపరీతంగా వస్తున్నాయని డెంగ్యూ మలేరియా టైఫాయిడ్, సీజనల్ జ్వరాల వ్యాపిస్తున్నాయని, స్వచ్ఛతనం-పచ్చదనం అంటూ ఉట్టి మాటలకే పరిమితం అవుతున్నారని ఫ్రైడే డ్రై డే అంటూ పత్రిక ప్రకటనలకే పరిమితం అవుతున్నారని, డెంగ్యూ మలేరియా నుండి ఏ విధంగా రక్షించుకోవాలో ఒక్కసారి కూడా ప్రజలతో అవగాహన సదస్సు పెట్టకపోవడం ఎటని, చుట్టుపక్కల విపరీతమైన గడ్డి పెరిగి పాములు, తెలు,ఇళ్లలో దర్శనమిస్తున్నాయని, కాలువలు తీసేందుకు మున్సిపాలిటీ సిబ్బంది రాకపోవడం దౌర్భాగ్యమని, ఇప్పటికైనా 6వ వార్డు ప్రజల ఆరోగ్య దృష్ట్యా మున్సిపల్ కమిషనర్ స్పందించి ప్రతిరోజు చెత్త తీసుకెళ్లే విధంగా , డ్రైనేజీలు మరియు గడ్డి తీసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ కె, ఖయ్యుమ్, ఎండీ హనీఫ్, యాకుబ్, యూసుఫ్,రసూల్, శంకర్, రహీం, రఫీ, అజీజ్, విజయ్, అజీమ్,జానీ, రానదీర్, షహీన్, వహీదా,గౌసియా, షఫీయా,దాసరి శివ,తదితరులు పాల్గొన్నారు

# బంచరాయితండలో అంబరాన్నంటిన తీజ్ సంబరాలు.....

**బంజారాల సంప్రదాయానికి ప్రత్యేక తీజ్...**

**గంగమ్మ ఒడిలో చేరుకున్న తీజ్...**

**బానోత్ దేవేందర్ నాయక్....**



మహబూబాబాద్(గౌతమ్ న్యూస్): ,మహబూబాబాద్ జిల్లా బంజారాలసంప్రదాయకప్రతికైనా తీజ్ పండుగను బంచరాయితండాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కురవి మండల కేంద్రంలోని బంచరాయితండ లో తీజ్ ను గంగమ్మ ఒడిలోకి నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు బానోత్ దేవేందర్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బానోత్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ... పండుగ తొమ్మిది రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయి. తొమ్మిదో రోజు నిమజ్జనం చేస్తారని తెలిపారు. ఈ తీజ్ పండుగను పెల్లి కానీ గిరిజన యువతులు ఘనంగా నిర్వహిస్తారని బంజారాల సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక పండుగ తీజ్ అని అన్నారు.

**బోరడి ఝుప్కెరో తీజ్ పండుగ ప్రత్యేక ఘట్టం....**

తీజ్ పండుగ లోనే బోరడి ఝుప్కెరో కార్యక్రమం ఒక ప్రత్యేక ఘట్టం. బోరడి అంటే రేగు ముళ్లని, ఝుప్కెరో అంటే గుచ్చడం అని అర్థం బుట్టల్లో గోధుమలను చెల్లి రోజు సాయంత్రం బోరడి ఝుప్కెరో కార్యక్రమం నిర్వహిస్తారు.

**ఢమోళి చుర్మో.....**

బియ్యం పిండితో రొట్టెలు చేసి బెల్లం ను కలిపి ముద్దను చేసి మేరమా భవాని అమ్మవారికి సమర్పించే కార్యక్రమాన్ని ఢమోళి అంటారు.

**గాన్ గోర్ పూజా.......**

తొమ్మిదో రోజు తమ బంజారా ఆరాధ్య దేవతల ప్రతిరూపాలను మట్టితో చేసి పూజించి వారికి పెళ్లి చేస్తారు. అబ్బాయి ( డోక్ర ) అమ్మాయి ( డోక్రి ) ప్రతి రూపాలను మట్టితో చేసి ఆరాధిస్తారు. పెళ్లి కానీ ఆడపిల్లలు తమను డోక్రిలుగా ఊహించుకుంటారు. పెళ్లి అయితే తమ వంటింటిని వదిలి వెళ్లవలసి వస్తుందని దుఃఖంతో ఏడుస్తారు. వారిని సోదరులు ఓదార్పుతారు. బావ వరుస వారు ఆటపట్టిస్తూ కొంచెం దుఃఖం కొంచెం ఆనందంతో ఈ పండుగ కొనసాగుతుంది. యధావిధిగా తీజ్ కార్యక్రమం తొమ్మిదో రోజున తీజ్ బంజారా లు ఘనంగా పూజించుకుంటారు. తీజ్ నిమర్జనానికి బంధు మిత్రులందరికీ ఆహ్వానిస్తారు. కొత్త బట్టలు ధరించి అత్యంత పవిత్రంగా మేరమా భవాని సేవాభాయ (సేవాలాల్) కు పూజలు నిర్వహిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలు సాదు, సీతారాం సాదు గ్రామ పెద్దమనుషులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ ఆఫీసర్ లేక ఆగిన రైతుల రుణాల రెన్యూవల్స్....

- రంగంపేట బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ వచ్చేది ఎప్పుడు
- నాన్న ఇబ్బందులు పడుతున్న రైతులు
- అప్పు సప్పు చేసి రెన్యువల్ చేశాము..
- రుణాలు ఇచ్చేది ఎప్పుడు
- గ్రామాల రైతుల ఆవేదన
- అధికారులు తక్షణమే స్పందించాలి




మండలంలోని రంగంపేటలో ఉన్న ఎస్ బీఐ బ్యాంకులో గత కొన్ని నెలలుగా ఫీల్డ్ ఆఫీసర్ లేక రుణాల రెన్యూవల్ చేయలేక కొత్త రుణాలు పొందలేక రైతులు సతమతమవుతున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ ప్రక్రియలో భాగంగా కొంత మంది రైతుల రుణాలు గతంలో రెన్యూవల్ చేయగా మరికొంత మంది రైతులు అవగాహన లోపంతో రెన్యూవల్ చేయలేకపోయారు. అయితే రుణమాఫీకి అర్హులై రెన్యూవల్ చేసిన రైతులకు వెంటనే కొత్త రుణాలు మంజూరు కాగా రెన్యూవల్ చేయలేని రైతులకు రుణాలు మంజూరు కాకపోవడంతో నిరాశ కలిగిస్తోంది. దీంతో సకాలంలోరుణాలు అందక కొందరు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు నెల రోజులు గడిచినా బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్ లేకపోవడం గమనార్హం. బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంతో రుణమాఫీ కి అర్హులైన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రంగంపేట ఎస్ బీఐ బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్ ను నియమించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## అక్రమ కట్టడాలపై కమిషనర్ రంగనాథ్ ఉక్కుపాదం



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): హైదరాబాద్ పరిధిలో అక్రమ కట్టడాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉక్కుపాదం మోపుతు న్నారు. తాజాగా చందానగర్ పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ లో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివే స్తున్నారు. వైశాలినగర్ లోని ప్రభుత్వ భూమిలో మూడు అక్రమ నిర్మాణాలను గుర్తించిన హైడ్రా భారీ బిల్డింగ్ లను జేసీబీలతో నేలమట్టం చేస్తోంది. నిన్నటి ఉదయం నుంచి మొదలైన కూల్చివేత లు..ఇవాళ సైతం కొనసా గుతున్నాయి. కూల్చివేత టైమ్ లో ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా అధికారులు భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు. కాగా , దాదాపు 18 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బూమ్రు ఖుద్దీన్ దవాళ్ చెరువులో అధికారుల నిర్లక్ష్యంతో బఫర్ జోన్లలో నిర్మాణాలు జోరందుకున్నాయి. దాదాపు 10 ఎకరాల చెరువు భూమిని కబ్జా చేసినట్లు గుర్తించారు. రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు.. మొత్తం 20 ప్రహరీలు, 6 నిర్మాణాలను పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేప ట్టారు. బహదూర్‌పురా ఎమ్మెల్యే ముబిన్ కూల్చి వేతలను నిలిపివేయాలని హైడ్రా సిబ్బందిని అడ్డుకోగా, పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

## కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడిగా ఎలగందుల రాజు





ఖానాపురం (గౌతమ్ న్యూస్): ఖానాపురం మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజును నియామకమయ్యారు.ఏఐసీసీ సభ్యులు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఈమేరకు ప్రకటించారు. ఖానాపురం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎలగందుల రాజు ని పలువురు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎల్లాగౌడ్ , ఖానాపురం మండల్ యూత్ ఉపాధ్యక్షుడు పల్స ప్రశాంత్ , బుధరావుపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మొలకల మురళి , మనుబోతుల గడ్డ యూత్ అధ్యక్షుడు మేకల రాజు ,యూత్ నాయకులు మనీష్ ,హరీష్, వినయ్ ,మల్సూర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అమెజాన్ డేటా సెంటర్ విస్తీర్ణం



హైదరాబాద్(గౌతమ్ న్యూస్): అమెజాన్ కంపెనీ హైదరా బాద్‌లో తన డేటా సెంటర్ ను విస్తరించే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ప్రదర్శిం చింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్ ప్లానింగ్ అండ్ డెలివరీ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్, కంపెనీ ప్రతినిధి బృందంతో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమావేశమ య్యారు. తెలంగాణలో అమెజాన్ డేటా సెంటర్ కార్యకలాపా లపై చర్చలు జరిపారు. ఇప్పటికే తెలంగాణలో అమెజాన్ కంపెనీ కార్యక లాపాలను విస్తరించింది. ప్రపంచంలోనే అమెజాన్ కంపెనీకి చెందిన అతిపెద్ద కార్పొరేట్ భవనం హైదరా బాద్‌లో ఉంది. గత ఏడాది అమెజాన్ డెడికేటేడ్ ఎయిర్ కార్గో నెట్‌వర్క్ అమెజాన్ ఎయిర్ ప్రారంభించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్‌కు సంబం ధించి హైదారాబాద్‌లో మూడు డేటా సెంటర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయి. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ ఆధారిత సేవలతో కొత్త హైపర్ స్కేల్ డేటా సెంటర్‌తో పాటు తమ వ్యాపారాన్నివిస్తరించే ఆలో చనలను ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు పంచుకున్నారు. అమెజాన్‌తో చర్చలు విజయవంతమయ్యాయని మంత్రి శ్రీధర్ బాబు ప్రకటిం చారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారంతో పాటు ఉత్తమమైన ప్రోత్సా హకాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో అమెజాన్ డేటా సెంటర్ విస్తరణకు కంపెనీ మందుకు వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడికి నిరసన

### ప్రపంచవ్యాప్తంగా వెల్లువెత్తిన ఆందోళనలు




ఢాకా, వాషింగ్టన్, : బంగ్లాదేశ్‌లో హిందువుల ఆలయాలు, ఇళ్లు, వ్యాపార సంస్థలపై దాడిని నిరసిస్తూ ఢాకా, చట్టగ్రాం నగరాలలో వరుసగా రెండోరోజూ వేలాదిమంది హిందువులు ఆందోళనలు నిర్వహించారు. వారికి సంఘీభావంగా వేలాదిమంది ముస్లింలు, విద్యార్థులు ఆందోళనల్లో పాల్గొన్నారు. మైనారిటీలను వేధిస్తున్నవారిపై విచారణ వేగవంతానికి ప్రత్యేక ట్రైబ్యునళ్లను ఏర్పాటు చేయాలని, పార్లమెంటులో 10 శాతం సీట్లను మైనారిటీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఢాకాలోని షాబాగ్ ప్రాంతంలో నిరసన సందర్భంగా మూడు గంటలపాటు ట్రాఫిక్ స్తంభించింది. మరోవైపు బంగ్లాదేశ్‌లో హిందువులపై హింసాత్మక దాడులు పెరగడాన్ని నిరసిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తాయి. దాడులను ఖండిస్తూ లండన్, వాషింగ్టన్ డీసీ సహా ప్రధాన నగరాలలో ప్రదర్శనలు నిర్వహించారు. లండన్‌లోని పార్లమెంటు భవనం ఎదుట ఆందోళనకారులు బంగ్లాదేశ్ జెండా, చిహ్నాలతో నిరసన తెలిపారు. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వివిధ మానవహక్కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం వద్ద కూడా శనివారం ఆందోళన నిర్వహించారు. కాగా, దేశంలో మైనారిటీలపై జరుగుతున్న దాడుల్ని బంగ్లాదేశ్ తాత్కాలిక నేత మొహమ్మద్ యూనస్ ఖండించారు. హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులను కాపాడవలసిందిగా యువతను కోరారు. ని

## కాళేశ్వరం కొట్టుకుని పోతే నీళ్లెలా వచ్చాయి

### కాంగ్రెస్. బీజేపీ ఒక్కటే..

### మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



సిద్దిపేటజోన్: కాళేశ్వరం కొట్టుకు పోయిందని రాద్ధాంతం చేశారని, ఇప్పుడు నీళ్లు ఎలా వచ్చాయని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని, ఈ రెండు పార్టీలు తెలంగాణకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 229 మందికి సీఎం సహా యనిధి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగితే మొత్తం కాళేశ్వరం కూలిపోయిందని కాంగ్రెస్ బద్నాం చేసిందని, మరి ఇప్పుడు రంగనాయక సాగ ర్‌లోకి కాళేశ్వరం గోదారి నీళ్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. నేడు రంగనాయక సాగర్ నిండుకుండలా ఉందన్నారు. రెండు పంటలకు సరిపడేలా నీళ్లు ఉన్నా యని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బెల్ట్ షాపులు మూసివే స్తామని చెప్పి నేడు గల్లీ గల్లీలో పెట్టిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేసిందని, గుండు సున్నా ఇచ్చిందని విమర్శించారు.

# కొండా బాపూజీ ఏర్పాటు చేసిన కుల సంఘం వారి ఆశయాలతో ముందుకు సాగే విధంగా పనిచేద్దాం

### పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి

### తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం 33 జిల్లాల ఐక్యత వర్ధిల్లాలి

### కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధిస్తానంటున్న మహబూబాబాద్ జిల్లా పద్మశాలి సంఘం జిల్లా నాయకులు చిలుకమారి వెంకటేశ్వర్లు



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా పట్టణ పద్మశాలి కుల సంఘం స్థానిక వెంకటేశ్వర బజార్ లో గల భవనంలో ఏర్పాటుచేసిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం 33 జిల్లాల పర్యటనలో భాగంగా ఆదివారం మహబూబాబాద్ పట్టణంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం భక్త మార్కండేయ చిత్రపటానికి పూల మాటలు వేసిననంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తూ కులాన్ని భ్రష్టు పట్టించే విధంగా తాత్కాలిక భ్రమలతో కొంతమంది వ్యక్తులు సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆ ఉచ్చులో పడకుండా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నెలకొల్పిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘంతో మనమంతా కలిసి ముందుకు సాగిమని వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేద్దామని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమ్మర్తపు మురళి ఆదివారం పద్మశాలి భవనంలో ఏర్పాటు చేసిన మహబూబాబాద్ జిల్లా పద్మశాలి సంఘం సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 1962వ సంవత్సరంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘాన్ని నారాయణగూడ లోని వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ భవనంలో ఏర్పాటు చేశారు. మొదలు ఇప్పటి వరకు అజరామరంగా పద్మశాలి సమాజానికి సేవలందిస్తూ ముందుకు సాగుతున్నది. ఈ సంఘం పేరు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అని తెలిపారు. ఇప్పుడు సమాజంలో అప్పుడప్పుడు ఇలాంటి సంఘాలు పుబ్బలో పుట్టి మాగలో మాయమైపోతాయని అన్నారు. గతంలో ఇలాంటి సంఘాలు ఎన్నో వచ్చి కాలగర్భంలో కలిసిపోయాయని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం గత 62 సంవత్సరాలుగా ఈ సమాజానికి అనేక విశిష్ట సేవలందిస్తుందని, కాబట్టి సమాజం కోసం ఎవరు పనిచేస్తారన్న విషయం పద్మశాలి సమాజానికి తెలుసు అన్నారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థ ఎన్నికలకు అందరూ సిద్ధం కావాలని అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలకు టికెట్లు కేటాయించాలని, కేటాయించే విధంగా మా వంతు కృషి చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర జౌళి మరియు చేనేత శాఖ మాత్యులను వెల్లి మర్యాదపూర్వకంగా కలవగా సానుకూలంగా స్పందించి తుమ్మల నాగేశ్వరరావును వెళ్లి కలవగా వారు తిఫ్ట్ ఫండ్ మరియు నేతన్న భీమా, వంటి పథకాలకు త్వరలోనే నిధులు విడుదల చేయనట్లు తెలిపారని అన్నారు. ఈ సందర్భంగా అఖిలభారత పద్మశాలి యువజన సంఘం జాతీయ ఇంచార్జ్ అవ్వారి భాస్కర్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచందర్ లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు రాజ్యాధికారం లేని కులాలు అంతరించిపోయాయి అన్న విధంగా పద్మశాలి సమాజం ముందుకు సాగడం శోచనీయ మన్నారు. అందుకే ఈ సమాజం రాజకీయంగా వెనుకబడిపోయిందని తక్షణం రాజకీయంగా ముందుకు వెళ్లడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. చేనేత వృత్తి ఉంటేనే పద్మశాలి సమాజానికి గుర్తింపు ఉంటుందని ఆ వృత్తిని కాపాడాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిదని తెలియజేశారు. నల్గొండ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పొట్ట బత్తిని సత్యనారాయణ, కర్నాటి యాదగిరి మాట్లాడుతూ జిల్లాలో పద్మశాలీలకు ఏ ఆపద వచ్చినా ముందుండి ఆదుకుంటున్నామని తెలిపారు స్థానిక సంస్థల్లో అన్ని రాజకీయ పార్టీలను కలిసి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా నాయకులు చిలుకమారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు సెక్రటరీ గత ముప్పై సంవత్సరాలుగా ఉమ్మడి జిల్లాలో సంఘ సంయుక్త నిర్వహణ కార్యదర్శి, రాష్ట్ర న్యాయ విభాగ ఉపాధ్యక్షులుగా అదే సంకల్పంతో మహబూబాబాద్ జిల్లా సంఘం ఉపాధ్యక్షులుగా మరియు జిల్లా గౌరవ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తించినారు. కనుక మీరు మా సంఘంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధించే విధంగా కృషి చేయాలని, మీ యొక్క సేవలు రాష్ట్రానికి జిల్లాకు ఎంతో ముఖ్యమని ప్రోత్సహించడంతో స్ఫూర్తిని అనుసరించి రాజకీయంగా అనుభవం ఉన్న మీరు కోణంలో ఆహ్వానించడంతో అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన అనంతరం పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందున ఇటు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు, మరియు జౌలి, చేనేత శాఖ మాత్యులకు అభినందనలు ధన్యవాదాలు తెలుపుతూ నేను మీతో పాటు సంఘానికి నాయక సాయి శక్తుల సంఘ అభివృద్ధి కోసం తోడ్పాటునందిస్తానని ఈ సమావేశంలో తెలపనైనది. అందుకనుగుణంగా రాష్ట్ర నాయకత్వం సంఘం అధ్యక్షులు నాకు అందించే ప్రతీ పనిని తూచ తప్పకుండా నా వంతు బాధ్యతగా నిర్వహిస్తానని ఈ సభలో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి రాష్ట అధ్యక్షులు కమర్తపు మురళీ, ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచందర్ రావు, మానుకోట జిల్లా కన్వీనర్ వన్నాల సాగర్, జాతీయ యువజన సంఘం అవారి భాస్కర్, మహబూబాబాద్ జిల్లా నాయకులు చిలకమారి వెంకటేశ్వర్లు, డాక్టర్ పరికపండ్ల అశోక్, డాక్టర్ పాషి కుంట విష్ణుమూర్తి, రాసాల రమేష్, జెళ్ళ నరేందర్, నల్ల కనకయ్య, మెతుకు సత్యం బొమ్మ వెంకటేశ్వర్లు, కొమకుల రాజేశ్వర్, అనుమాల వెంకటేశ్వర్లు మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు సామల నరసయ్య, మల్సూర్ చిలుక నరసయ్య, వంగా అమరేందర్, గడదాసు వెంకటేశ్వర్లు, ములక కృష్ణమూర్తి శ్రీనివాస్ రవికుమార్, కస్తూరి శ్రీనివాస్, బాల్నే సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన తీజ్ సంబరాలు.....

### బంజారాల సంప్రదాయానికి ప్రత్యేక తీజ్...

### గంగమ్మ ఒడిలో చేరుకున్న తీజ్...



కురవి (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కురవి మండల బంజారాల సంప్రదాయక ప్రతికైనా తీజ్ పండుగను లింగ్యాతండా (బి )లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తీజ్ ను గంగమ్మ ఒడిలోకి నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుగులోత్ నవీన్ మరియు మండల కో ఆర్డినేటర్స్ అజ్మీర తరుణ్, మాలోత్ రమేష్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వారు మాట్లాడుతూ... పండుగ తొమ్మిది రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయి. తొమ్మిదో రోజు నిమజ్జనం చేస్తారని తెలిపారు. ఈ తీజ్ పండుగను పెళ్లి కానీ గిరిజన యువతులు ఘనంగా నిర్వహిస్తారని బంజారాల సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక పండుగ తీజ్ అని అన్నారు.

#### బోరడి ఝుప్కెరో తీజ్ పండుగ ప్రత్యేక ఘట్టం....

తీజ్ పండుగ లోనే బోరడి ఝుప్కెరో కార్యక్రమం ఒక ప్రత్యేక ఘట్టం. బోరడి అంటే రేగు ముళ్లని, ఝుప్కెరో అంటే గుచ్చడం అని అర్థం బుట్టల్లో గోధుమలను చెల్లి రోజు సాయంత్రం బోరడి ఝుప్కెరో కార్యక్రమం నిర్వహిస్తారు.

#### ఢమోళి చుర్మో.....

బియ్యం పిండితో రొట్టెలు చేసి బెల్లం ను కలిపి ముద్దను చేసి మేరమా భవాని అమ్మవారికి సమర్పించే కార్యక్రమాన్ని ఢమోళి అంటారు.

#### గాన్ గోర్ పూజా.......

తొమ్మిదో రోజు తమ బంజారా ఆరాధ్య దేవతల ప్రతిరూపాలను మట్టితో చేసి పూజించి వారికి పెళ్లి చేస్తారు. అబ్బాయి ( డోక్ర ) అమ్మాయి ( డోక్రి ) ప్రతి రూపాలను మట్టితో చేసి ఆరాధిస్తారు. పెళ్లి కానీ ఆడపిల్లలు తమను డోక్రిలుగా ఊహించుకుంటారు. పెళ్లి అయితే తమ వంటింటిని వదిలి వెళ్లవలసి వస్తుందని దుఃఖంతో ఏడుస్తారు. వారిని సోదరులు ఓదార్చుతారు. బావ వరుస వారు ఆటపట్టిస్తూ కొంచెం దుఃఖం కొంచెం ఆనందంతో ఈ పండుగ కొనసాగుతుంది. యధావిధిగా తీజ్ కార్యక్రమం తొమ్మిదో రోజున తీజ్ బంజారా లు ఘనంగా పూజించుకుంటారు. తీజ్ నిమర్జనానికి బంధు మిత్రులందరికీ ఆహ్వానిస్తారు. కొత్త బట్టలు ధరించి అత్యంత పవిత్రంగా మేరమా భవాని సేవాభాయ (సేవాలాల్) కు పూజలు నిర్వహిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాదు గ్రామ పెద్దమనుషులు మరియు సుధీర్, వినయ్, రజనీకాంత్, శ్రీరామ్, ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# 'గుండె'ను వీడని గమనం 'కంటి'ని వదలని జ్ఞాపకం

### గుండె, కిడ్నీలు అమర్చుకున్న వారిలో.. వాటి 'ఓనర్ల' జ్ఞాపకాలు, అలవాట్లు

### ఓ పాత సినిమా.. కంటిచూపు దెబ్బతిన్న ఒక యువకుడికి, అంతక్రితమే మరణించిన మరో వ్యక్తి కళ్లను అమర్చుతారు..



ఆపరేషన్ సక్సెస్.. యువకుడికి చూపు బ్రహ్మాండంగా వచ్చేస్తుంది.. కానీ తరచూ ఎవరో వచ్చి తనను కత్తితో పొడుస్తున్నట్టుగా కళ్ల ముందు ఏదో దృశ్యం తారాడుతూ ఉంటుంది.. నిజానికి ఆ కళ్లకు సంబంధించిన వ్యక్తి చనిపోవడానికి కారణమైన ఘటన అది. ఇదంతా జస్ట్ సినిమాటిక్ ఫిక్షన్, అవయవాల్లో అలా జ్ఞాపకాలేవీ నిక్షిప్తమయ్యే అవకాశమే లేదన్నది ఇటీవలి వరకు ఉన్న భావన. కానీ ఎవరి అవయవాలనైనా మరొకరికి అమర్చినప్పుడు.. వారి లక్షణాలు, అలవాట్లు కూడా వస్తాయని ఓ అధ్యయనంలో తేలింది. అమెరికాలోని కొలరాడో యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ శాస్త్రవేత్తలు ఈ అంశంపై పరిశోధన చేశారు.

#### సెల్యులార్ మెమొరీతోనే ఇదంతా!

శరీరంలో అన్ని కణాలకు కొంత జ్ఞాపకశక్తి ఉంటుందన్న 'సెల్యులార్ మెమొరీ' సిద్ధాంతాన్ని కొలరాడో వర్సిటీ శాస్త్రవేత్తలు తెరపైకి తెస్తున్నారు. ప్రతి వ్యక్తికి సంబంధించి కిడ్నీలు, గుండె, కళ్లు... వంటి వాటిలో.. వారి శారీరక, మానసిక లక్షణాల జ్ఞాపకాలు ఉంటాయని చెప్తున్నారు. వేరేవారికి ఈ అవయవాలు అమర్చినప్పుడు వారిని ఈ 'సెల్యులార్ మెమొరీ' ప్రభావితం చేస్తుందని.. అందుకే వారిలో కొత్త లక్షణాలు, అలవాట్లు కనిపిస్తాయని అంటున్నారు. మన కంప్యూటర్‌లో ఆపరేటింగ్ సిస్టమ్‌ను అప్‌డేట్ చేసుకుంటే కొత్త ఆప్షన్లు అందుబాటులోకి వచ్చినట్టుగా.. దీనిని పోల్చుకోవచ్చని చెప్తున్నారు.

#### అవయవ మార్పిడికి ముందు, తర్వాత..

శాస్త్రవేత్తలు యూనివర్సిటీ పరిధిలోని ఆస్పత్రిలో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు చేయించుకున్న 47 మందిని స్టడీకి ఎంచుకున్నారు. ఇందులో కిడ్నీ, లివర్ నుంచి గుండె మార్పిడి వరకు చేయించుకున్నవారు ఉన్నారు. వారిలో అవయవ మార్పిడికి ముందు, తర్వాత ఉన్న అలవాట్లు, లక్షణాలను నమోదు చేశారు. అవయవ మార్పిడి తర్వాత ఎదుర్కొన్న అనుభవాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నో చిత్రమైన అంశాలు వెల్లడయ్యాయి. డ్యూటీలో ఉన్న ఓ పోలీస్ ఆఫీసర్‌ను నేరస్తులు పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో కాల్చి చంపేశారు. అతడి గుండెను ఓ యువకుడికి అమర్చారు. అవయవ మార్పిడి తర్వాత తరచూ తనను ఎవరో దగ్గరి నుంచి కాల్చేస్తున్నట్టుగా కలలు వస్తున్నాయని.. బుల్లెట్ తాకినట్టుగా నుదుటిపై తీవ్రంగా నొప్పికూడా వస్తోందని ఆ యువకుడు డాక్టర్లకు చెప్పాడు. ఓ మూడేళ్ల పిల్లాడికి పవర్ రేంజర్స్ బొమ్మలంటే చాలా ఇష్టం. ఎప్పుడూ వాటితోనే ఆడుకునేవాడు. కానీ అతడికి గుండె మార్పిడి శస్త్రచికిత్స చేశాక.. ఒక్కసారిగా ఆ బొమ్మలను దూరం పడేయడం మొదలుపెట్టాడు. చిత్రమేంటంటే.. అతడికి అమర్చిన గుండె ఓ ఏడాదిన్నర చిన్నారిది. పవర్ రేంజర్స్ బొమ్మలను అందుకోవడానికి ప్రయత్నిస్తూ.. కిటికీ నుంచి పడిపోయి చనిపోయాడు. ఇవే కాదు. ఆపరేషన్‌కు ముందు వరకు ఎంతో ప్రశాంతంగా ఉండే వ్యక్తి.. తర్వాత తీవ్రంగా కోపతాపాలకు, తీవ్ర భావోద్వేగాలకు గురవడాన్ని శాస్త్రవేత్తలు గమనించారు. మరోవైపు ఎప్పుడూ మూడీగా ఉండే కొందరు.. ఆపరేషన్ తర్వాత యాక్టివ్‌గా మారడం, అందరితో చనువుగా ఉండటాన్ని గుర్తించారు. ఒక్కసారిగా కొత్త అలవాట్లు రావడం, అప్పటివరకు ఇష్టంగా చేసిన పనులు అసలే నచ్చకపోవడం, ఆధ్యాత్మిక నమ్మకాల్లోనూ మార్పులు రావడం వంటివి గమనించారు.

